# HYDERABAD

Courtesy by

THE HANS INDIA

ఆంధ్రప్రభ

సూర్య

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

ఆదాబ్ హైదరాబాద్

Siasat English Weekly

## తొలిసారిగా నేషనల్ ఇంజ్యూరీ ప్రివెన్షన్ వీక్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** నగరంలో ఏటా వేలాదిమంది గాయాలపాలై మరణిస్తున్నారు. ఇలాంటి మరణాలు అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా పలు స్వచ్ఛంద సంస్థలు కలిసి నేషనల్ ఇంజ్యూరీ ప్రివెన్షన్ వారాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నాయి. దేశంలోని 10నగరాల్లో సెప్టెంబర్ 1న మొదలై 7వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో స్పైనల్ కార్డ్ సొసైటీ, ఇండియన్ అర్థోపెటిక్ అసోసియేషన్, అసోసియేషన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్, ఇండియన్ స్పైనల్ ఇంజ్యూరీ సెంటర్, ఇ ండియన్ ఇంజ్యూరీ ఫౌండేషన్ తదితర సంస్థల ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ డిజీహెచ్ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థులు,యువతకు అవగాహాన కార్యక్రమాలు నిర్వహించారు. గాయాలుకాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈసందర్భంగా ఆర్థోపెడిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.శివశంకర్ మాట్లాడుతూ ఈవిధమైన కార్యక్రమా నిర్వావాణకు స్వచ్ఛంద సమాజిక సంస్థలు ముందుకు రావడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. గాయాల నిరోధంలో భాగంగా ప్రిహాస్పిటల్, అత్యవసర చికిత్స లాంటి వాటిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని స్పైన్ సర్జన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ ఆచార్యా కోరారు.

## హైదరాబాద్‌లో తొలిసారిగా నేషనల్ ఇంజ్యూరీ ప్రివెన్షన్ వారం

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభ న్యూస్) : నగరంలో ఏటా వేలాది మంది గాయాలపాలై మరణిస్తున్నారు. ఇలాంటి మరణాలను అడ్డుకునే ప్రయత్నం మొదలైంది. స్పైనల్ కార్డ్ సొసైటీ, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ స్పైన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ అసోసియేషన్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్, ఇండియన్ స్పైనల్ ఇంజ్యూరీస్ సెంటర్, ఇండియన్ హెడ్ ఇంజ్యూరీ ఫౌండేషన్ తదితర సంస్థలు కలిసి హైదరాబాద్‌లో తొలిసారిగా కేంద్రప్రభుత్వ డీజీహెచ్ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా నేషనల్ ఇంజ్యూరీ ప్రివెన్షన్ వారం నిర్వహిస్తున్నాయి. ఈసందర్భంగా ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.బి.శివశంకర్ మాట్లాడుతూ... ఈ విధమైన కార్యక్రమాల నిర్వహణకు పలు స్వచ్ఛంద, సామాజిక సంస్థలు ముందుకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. స్పైన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ శంకర ఆచార్య మాట్లాడుతూ... గాయాల నిరోధంలో భాగంగా ప్రి హాస్పిటల్, అత్యవసర చికిత్స లాంటి వాటిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## జాతీయ గాయాల నివారణ వారోత్సవం

హైదరాబాద్ : వెన్నెముక వైద్య నిపుణులు సమష్టిగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలోని ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ (డిజిహెచ్ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తొలి జాతీయ గాయాల నివారణ వారోత్సవాన్ని ప్రారంభించారు. ఏటా నగరంలో వేలాది మంది ప్రాణాల రక్షణ కు గణనీయంగా దోహదం చేసే ఈ కార్యక్రమంలో స్పైనల్ కార్డ్ సొసైటీ, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ (ఐఒఎ), అసోసియేషన్ ఆఫ్ స్పైన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఎఎస్ఎస్ఐ), ఇండియన్ స్పైనల్ ఇంజ్యూరీస్ సెంటర్ (ఐఎస్ఐసి), మరి 10 సొసైటీలు పాల్గొంటున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీతో సహా పది నగరాలలో బుధవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ నెల 7 వరకు కొనసాగుతుంది. విద్య, పరిశోధన, సలహా ద్వారా గాయాల నివారణ గురించి జనంలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. స్పైనల్ కార్డ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ హెచ్ఎస్ ఛాబ్రా ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్‌లో రోడ్డు ప్రమాదాలు, కాలు జారి పడడాలు గాయాలకు ప్రధాన కారణాలని, వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల మరణాల్లో దాదాపు పది శాతం భారత్‌లో సంభవిస్తున్నాయని తెలిపారు.

# HYDERABAD

Courtesy by



ڈائریکٹوریٹ جنرل آف ہیلتھ سروسز (ڈی جی ایچ ایس) وزارت صحت اور خاندانی بہبود (ایم او ایچ ایف ڈبلیو) کے زیر اہتمام قومی زخموں سے بچاؤ کا پہلا ہفتہ قومی دارالحکومت سمیت ہندوستان کے 10 شہروں میں شروع کیا گیا یہ پروگرام 7 ستمبر تک جاری رہے گا جس کا مقصد کھلاڑیوں کے علاوہ عام شہریوں میں تعلیم، تحقیق اور وکالت کے ذریعے زخم سے بچاؤ کے بارے میں آگاہی پیدا کرنا ہے۔

# HYDERABAD

Courtesy by

కేంద్రప్రభుత్వ డీజీహెచ్ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా

## హైదరాబాద్‌లో తొలిసారిగా నేషనల్ ఇంజ్యూరీ ప్రివెన్షన్ వారం



**హైదరాబాద్ (ఆదాబ్ హైదరాబాద్):** నగరంలో ఏటా వేలాది మంది గాయలపాలై మరణిస్తున్నారు. ఇలాంటి మరణాలను అడ్డుకునే ప్రయత్నం మొదలైంది. స్పైనల్ కార్డ్ సొసైటీ, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ స్పైన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ అసోసియేషన్ ఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్, ఇండియన్ స్పైనల్ ఇంజ్యూరీస్ సెంటర్, ఇండియన్ హెడ్ ఇంజ్యూరీ ఫౌండేషన్ తదితర సంస్థలు కలసి హైదరాబాద్ లో తొలిసారిగా కేంద్రప్రభుత్వ డీజీహెచ్ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా నేషనల్ ఇంజ్యూరీ ప్రివెన్షన్ వారం నిర్వహిస్తున్నాయి. చండీగఢ్ స్పైనల్ రిహాబ్, ది అసోసియేషన్ ఆఫ్ పీపుల్ విత్ డిజెబిలిటీ, ది స్పైనల్ ఫౌండేషన్, కారా మెడికల్ ఫౌండేషన్, స్పైన్ వెల్ నెస్ అండ్ కేర్ ఫౌండేషన్, బి బ్రేవ్, నినా ఫౌండేషన్ తదితర సంస్థలు కూడా ఈ కార్యక్ర మానికి అండగా నిలిచాయి. దేశంలో 10 నగరాల్లో సెప్టెంబర్ 1న మొదలైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 7 దాకా కొనసాగ నుంది. అవగాహన, అధ్యయనం, ప్రచారం ద్వారా గాయాలను నిరోధించడంపై ఈ కార్యక్రమం ప్రధానంగా దృష్టి పెడుతుంది. యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2019 నివేదిక ప్రకారం, తెలంగాణలో 2019లో 11,720 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారు. మరెన్నో రాష్ట్రాల్లో కూడా ఇదే విధ మైన మరణాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు, ప్రాణాలను కాపాడేం దుకు, జీవన నాణ్యత పెంచేందుకు ప్రయ త్నించే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. గాయాలు కా వడానికి రోడ్డు ప్రమాదాలు ప్రధాన కారణంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాల్లో సుమారు 10 శాతం మనదేశంలో జరుగుతున్నాయి. గాయాలపాలవుతున్న వారిలో అత్యధికులు 18 నుంచి 23 ఏ ళ్ళ లోపు వారేనని స్పైనల్ కార్డ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ హెచ్ఎస్ ఛాబ్రా అన్నారు. గాయాలను నిరోధించడం ద్వారా జీవన నాణ్యం కొనసాగించడం మాత్రమే కాకుండా బాధితులపై, కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని కూడా నిరోధించినట్లవుతుంది. నేషనల్ ఇంజ్యూరీ ప్రివెన్షన్ వారంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విధమైన కార్యక్రమాల నిర్వహణకు పలు స్వచ్ఛంద, సామాజిక సంస్థలు ముందుకు రావడంపై ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బి శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు. గాయాల నిరోధంలో భాగంగా ప్రి-హాస్పిటల్, అత్యవసర చికిత్స లాంటి వాటిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని స్పైన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ శంకర ఆచార్య కోరారు.



## IOA launches new initiative

The Spinal Cord Society, Indian Orthopedic Association (IOA), Association of Spine Surgeons of India (ASSI) and Indian Spinal Injuries Centre (ISIC) in association with 10 other societies, launched the first-ever National Injury Prevention Week under the aegis of the Directorate General of Health Services (DGHS), Ministry of Health and Family Welfare (MoHFW). The programme, launched in 10 cities across India including the national capital, will be held from September 1 till September 7, 2021 with the aim of building awareness about injury prevention through education, research, and advocacy. Dr HS Chhabra, President Spinal Cord Society, said: "Prevention Programmes are extremely cost-effective, investing $10 per person in such programmes can help us save nearly $3 billion in health care costs in two years."